సాక్షి
వైఎస్ఆర్ జిల్లా

మంగళవారం ׀ 21 ׀ నవంబర్ ׀ 2023



మళ్లీ జగనే రావాలి
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. - 8లో



రిమ్స్‌లో డీఎంఈ పర్యటన
రాష్ట్ర వైద్య విద్య డైరెక్టర్(డీఎంఈ) డాక్టర్ డీవీఎస్ఎల్ నరసింహం కడప ప్రభుత్వ సర్వజన వైద్య కళాశాలలో సోమవారం పర్యటించారు. - 8లో

గరిష్టం/కనిష్టం
32.9 /21.9

వాతావరణం
జిల్లాలో సోమవారం 21.9 - 32.9 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 7.4 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్.

న్యూస్‌రీల్

నేడు మత్స్యకార దినోత్సవం
కడప అగ్రికల్చర్ : కడప మత్స్యశాఖ కార్యాలయం సమీపంలోని దేవుని కడప రోడ్డులో ఉన్న ఏపీ టూరిజం హాల్లో నవంబర్ 21వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని మత్స్యశాఖ ఇన్‌చార్జి డిప్యూటి డైరెక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు.జిల్లాలోని మత్స్య సహకార సంఘాల సభ్యులు, ఆక్వా రైతులు తప్పక హాజరుకావాలని తెలిపారు.

3న ఎన్ఎంఎంఎస్ పరీక్ష
కడప ఎడ్యుకేషన్ : 2023-24 విద్యా సంవత్సరానికి జాతీయ ఉపకార వేతన పరీక్ష(ఎన్ఎంఎంఎస్) డిసెంబర్ 3వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. ఈ విషయాన్ని డీఈఓ రాఘవరెడ్డి సోమవారం తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap.gov.in లో స్కూల్ లాగిన్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాల యూ-డైస్ కోడ్‌ను ఉపయోగించి లాగిన్ కావాలని, తమ పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసి ఇవ్వాలని డీఈఓ తెలిపారు.

కబడ్డీ జట్టుకు ఎంపిక


విద్యార్థిని మానస

వేంపల్లె : స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని మానస యూనివర్సిటీ కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ యోగాంజనేయులు తెలిపారు. సోమవారం కళాశాల పీడీ తేజేంద్ర మాట్లాడుతూ తమిళనాడులోని కరైకుడి అలగప్ప యూనివర్శిటీలో ఈనెల 22 నుంచి 25వ తేదీవరకు దక్షిణ భారత విశ్వవిద్యాలయాల మహిళల కబడ్డీ పోటీల్లో మానస పాల్గొంటుందని తెలిపారు. విద్యార్థినికి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

26న గజళ్ల పుస్తకావిష్కరణ
కడప కల్చరల్ : రాయలసీమ ఉర్దూ రచయిత సమాఖ్య ప్రధాన కార్యదర్శి, ఉర్దూ కవి సత్తార్ ఫైజీ రచించిన గజళ్ల పుస్తకం 'నషీద్'ను ఈనెల 26వ తేదీ ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించనున్నట్లు సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ ఇక్బాల్ ఖుస్రో తెలిపారు. కార్యక్రమానికి ప్రముఖ ఉర్దూ సాహితీవేత్త సత్తార్ సాహిర్ అధ్యక్షత వహిస్తారని, విశ్రాంత ఆచార్యులు డాక్టర్ ఖాసిం అలీఖాన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఉర్దూ సాహితీ ప్రముఖులు మహమ్మద్ షాహిద్, హిదాయతుల్లా, వసీవుల్లా బుక్తియార్, యూనుస్ తయ్యబ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

26న సాహిత్య సదస్సు
కడప కల్చరల్ : సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఈ నెల 26న సాహిత్య సదస్సు నిర్వహించనున్నట్లు ఆ కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ఈ కేంద్రంలో నెలనెల సీమ సాహిత్యం కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రొద్దుటూరుకు చెందిన విశ్రాంత తెలుగు పండితులు ఏసీ దస్తగిరి ఈ సందర్భంగా కొడవలూరు రామచంద్రరాజు రచన 'మహా సేనోదయం'పై ప్రసంగించనున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం
కడప కోటిరెడ్డిసర్కిల్ : కడపలోని శిశుగృహలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుకు కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ విజయరామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, నిర్ణయ ప్రమాణాలు దరఖాస్తు ఫారాలను హెచ్‌టీటీపీఎస్://కడప.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా పొందాలన్నారు. నోటిఫికేషన్ ప్రచురితమైన రోజు నుంచి పదిరోజుల్లోపు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. గడువు తేది తర్వాత వచ్చిన దరఖాస్తులు, అసంపూర్తి దరఖాస్తులు, ధృవీకరణ పత్రాలు జతపరచని వాటిని పరిగణలోకి తీసుకోబోమని తెలిపారు.

హార్సిలీహిల్స్ సందర్శన


పార్లమెంటు సెక్షన్ ఆఫీసర్ల బృందం

బి.కొత్తకోట : పార్లమెంటులో సెక్షన్ ఆఫీసర్లుగా నియమితులైన బృంద సభ్యులు సోమవారం బి.కొత్తకోట మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌ను సందర్శించింది. 40 మంది ఉన్న ఈ బృందం పార్లమెంటులో సెక్షన్ ఆఫీసర్లుగా నియమితులయ్యారు. ఇందులో భాగంగా భారత సంచార యాత్ర చేపట్టిన ఈ బృందం ముఖ్యమైన ప్రాంతాలు, పర్యాటక, సందర్శన ప్రాంతాల్లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా హార్సిలీహిల్స్ వచ్చిన ఈ బృందం కొండపై ప్రకృతి అందాలను తిలకించింది. కొండకు సంబంధించిన చరిత్ర, వింతలు, విశేషాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జనజాతర



బస్సు యాత్రలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యే, మేయర్ తదితరులు



మైదుకూరులో జరిగిన సామాజిక సాధికార యాత్రకు హాజరైన జనం

- మైదుకూరులో సామాజిక సాధికార యాత్రకు పోటెత్తిన బహుజనులు
- కెఎస్‌సీ కల్యాణమండపం నుంచి భారీగా బస్సు యాత్ర ర్యాలీ
- హారతి పళ్లాలతో స్వాగతం పలికిన మహిళలు

సాక్షి ప్రతినిధి, కడప : కార్తీక సోమవారం కావడం వల్ల భక్తులతో శివాలయాలు పోటెత్తగా, మరోవైపు మైదుకూరు జనజాతరతో హోరెత్తింది. బహుజనులంతా ఏకతాటిపై నాలుగురోడ్లు కూడలికి చేరారు. సామాజికంగా, రాజకీయంగా అండగా నిలుస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతుగా ఆత్మగౌరం నిలుపుకునేందుకు నియోజకవర్గ నలుమూలల నుంచి భారీ స్థాయిలో జనం చేరుకున్నారు. కేఎస్‌సీ కల్యాణమండపంలో తటస్థులతో సమావేశం అనంతరం అక్కడి నుంచి బస్సు యాత్ర ర్యాలీ ప్రారంభమైంది. 2 కిలోమీటర్లు ఉన్న ఈ ర్యాలీలో బస్సుపైన ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, డిప్యూటీ సీఎంలు నారాయణస్వామి, ఎస్‌బి అంజాద్‌బాషా తరలిరాగా, మైదుకూరు మహిళలు హారతి పళ్లాలు చేతబూని మంగళహారతులు ఇస్తూ స్వాగతం పలికారు. మరోవైపు దేవుడు పుట్టిన గడియల్లో పుట్టిన జగనన్నా...అంటూ రాగాయుక్తంగా ఉంటున్న వైఎస్సార్‌సీపీ పాటలకు మహిళలు కోలాటం కనువిందు చేసింది.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఛీత్కారాలు చవిచూసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజానీకానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆత్మగౌవరం దక్కింది. ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా..బీసీలని చులాయిస్తే కుదరదు, తోక కట్ చేస్తా.. అని హెచ్చరికలు చేసిన నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓవైపు. నా ఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు, నా మైనార్టీలని బడుగు, బలహీనవర్గాలను సొంతం చేసుకుంటున్న నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోవైపు నిలుస్తుండడంతో బహుజనులంతా ఆత్మగౌరవం దిశగా అడుగులు వేశారు. మైదుకూరులో వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్రకు కదిలివచ్చి కదం తొక్కారు. మైనార్టీలకు ప్రాధాన్యత లేని 2014-19 నాటి టీడీపీ సర్కార్‌కు మరోమారు మైనార్టీ దెబ్బ రుచిచూపిస్తామంటూ ఆత్మాభిమానం చాటుకుంటూ హెచ్చరికలు చేశారు.

ఆకట్టుకున్న నేతల ప్రసంగాలు....

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎప్పుడూ ఈ స్థాయిలో సామాజిక న్యాయం పాటించిన ముఖ్యమంత్రి భారతదేశ చరిత్రలో మరెవ్వరూ లేరని గణాంకాలతో వివరిస్తూ నేతల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. దేశ చరిత్రలో మైనార్టీ ప్రాతినిథ్యం లేకుండా ఉన్న ఏకైక మంత్రివర్గ కూర్పు సైతం టీడీపీకే దక్కిందని మంత్రులు వివరిస్తుంటే, వాస్తవమే కదానంటూ సభికులు చర్చించుకోసాగారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ. మైనార్టీలకు డిప్యూటీ సిఎం హోదా కట్టబెట్టిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కిందని నేతలు కొనియాడారు. సామాన్యులను ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా చేసి, రాజ్యాధికారం కల్పించారని నేతల స్వగతం వివరిస్తుంటే జనం ఆసక్తిగా ఆలకించారు.

సామాజిక స్పృహ మరచి ప్రవర్తించిన ఎల్లోమీడియా....

సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడితే ఎల్లోమీడియా మాత్రం సామాజిక స్పృహ మరచి మరీ ప్రవర్తించింది. బస్సు యాత్రలో పాల్గొనేందుకు మధ్యాహ్నం నుంచి వేలాది మంది సభాస్థలి వద్ద నేతల కోసం వేచిచూశారు. ప్రత్యేకించి మహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తరలివచ్చారు. వీరంతా మధ్యాహ్నం 2 గంటల నుంచి నేతల ప్రసంగాల కోసం ఎదురుచూశారు. వీరిలో చాలా మంది మైదుకూరు పట్టణం నుంచే కాకుండా సమీప గ్రామాల నుంచి తరలివచ్చారు. సభాస్థలి జనంతో కిక్కిరిసి పోయింది. సాయంత్రం కావడంతో మధ్య మధ్యలో కొంత మంది ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన వారు వెళ్లడం ఆరంభించారు. అదును కోసం అక్కడే వేచి ఉన్న ఎల్లోమీడియా వెంటనే కనీస స్పృహ మర్చిపోయింది. వెంటనే ఖాళీ కుర్చీల వీడియోలు, ఫొటోల కోసమే కార్యక్రమానికి వచ్చినట్లుగా ప్రవర్తించింది. మంత్రులు మాట్లాడుతున్నా అవేమీ పట్టనట్లుగా ఖాళీ కుర్చీల కోసం వెంపరాడారు. ఎల్లోమీడియా తాపత్రయం చూసిన ప్రజలు మధ్యాహ్నం నుంచి ఉన్న వారి గురించి రాయరు, చూపరు గానీ, ఇలాంటి ఫొటోలు తీసి కార్యక్రమం ఎత్తిపోయిందని మాత్రం రాయడానికి ముందుంటారని చీదరించుకుంటూ చర్చించుకోసాగారు.

పండుగలా సామాజిక సాధికార యాత్ర


సామాజిక సాధికార యాత్ర పండుగలా ఉంది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సామాజిక సాధికారత గురించి వింటూనే ఉన్నాం, అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదే. మాటల్లో చెప్పి చేతల్లో చేసి చూపించారు.బడుగు, బలహీన వర్గాల వారిని ప్రభుత్వంలో కీలకంగా మార్చారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగించాలి. అందుకు ప్రజలు మద్దతుగా నిలవాలి.
- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

చంద్రబాబు మోసగిస్తే... జగన్ అభిమానిస్తున్నారు


రాష్ట్రంలో ఓట్ల కోసం మహిళలు, రైతులను చంద్రబాబు మోసగిస్తే వారి అభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు కుటుంబ సభ్యులు, జన్మభూమి కమిటీలు బాగుపడ్డాయి, ప్రజలకు ఒక్క మేలు చేయలేదు. వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఇంత మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌ను అన్ని వర్గాల వారు ఆదరించాలి
- ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి

సంక్షేమం కొనసాగాలి


సమాజంలో పేదరికం పోవాలంటే సంక్షేమం, తోడ్పాటు కొనసాగాలి. గతంలో పింఛన్ కోసం వృద్ధులు పడిగాపులు కాసేవారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి తెల్లవారుజామునే అవ్వాతాతలకు పింఛన్ అందిస్తూ వారి ముఖాల్లో సంతోషం నింపుతున్నారు.
- ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

చేనేత వస్త్రాలను ఆదరించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేతలను ఆదరించాలని ఆప్కో డీఎం వరప్రసాద్, జిల్లా సహకార ఆడిట్ అధికారి అరుణకుమారి తెలిపారు. సోమవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా ఆప్కో మెగా చేనేత వస్త్రాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సహకార చట్టం -1964 ప్రకారం రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలు రిజిస్టర్ అయ్యాయన్నారు. ఆ సంఘాల్లో ఉత్పత్తి అయిన వస్త్రాలను మార్కెటింగ్ చేసే నిమిత్తం ఆప్కో సంస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని చేనేత కళాకారులు నైపుణ్యంతో ఉత్పత్తి చేస్తున్న ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి, ధర్మవరం చేనేత వస్త్రాలకు భౌగోళిక గుర్తింపు లభించిందన్నారు. చేనేత సహకార సంఘాల్లో చేనేత వర్గాలకు నిరంతర పని కల్పించడం వల్ల వారి కుటుంబ ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని, ఆ విధంగా సహకార వారోత్సవాల లక్ష్యం నెరవేరుతుందన్నారు.

26 నుంచి పెద్దదర్గా ఉరుసు

భద్రతా చర్యలపై పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్ష



పెద్ద దర్గా ఉరుసు నేపథ్యంలో బందోబస్తు నిర్వహించే ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

కడప అర్బన్ : కడపలోని అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) ఉరుసు ఈనెల 26 నుంచి మూడు రోజుల పాటు జరగనుంది. ఉరుసుకు పెద్ద ఎత్తున భక్తులు రానుండటంతో భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.మెరవణి ఊరేగింపు జరిగే రూట్‌లోని ప్రాంతాలను పరిశీలించారు. పెద్ద దర్గా నుంచి మాసాపేట సర్కిల్ వద్ద ఉన్న చిన్న దర్గా, మాచుపల్లి బస్టాండ్, ఆకులవీధి, సెవెన్‌రోడ్స్, గోకుల్ సర్కిల్, పాత వన్‌టౌన్ పీఎస్ సర్కిల్, బీకేఎం స్ట్రీట్, మండిబజార్, బళ్లారి రోడ్లను పరిశీలించారు. భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. మెరవణి ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో పబ్లిక్ సేఫ్టీని దృష్టిలో పెట్టుకుని ఉన్న లోపాలను జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ గుర్తించి పోలీస్ అధికారులకు, దర్గా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కడప డిఎస్పీ ఎం.డి షరీఫ్, ఎస్‌బి సిఐ అశోక్‌రెడ్డి, పోలీసు అధికారులు ఎస్పీ వెంట వున్నారు.

1,2 తేదీల్లో తెలుగుశాఖ జాతీయ సెమినార్



బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న వైవీయూ ఉపకులపతి ఆచార్య చింతామోహన్ తదితరులు

కడప ఎడ్యుకేషన్ : యోగివేమన విశ్వ విద్యాలయం తెలుగుశాఖ, ఆజ్మీర్ డీఏవి కళాశాల తమిళ సంస్కృతి పరిశోధన కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో సాహితీవేత్త వాన్విల్ కే రవి రచనలు విభిన్న దృక్పథాలు అనే అంశంపై డిసెంబర్ 1,2 తేదీల్లో జాతీయ సెమినార్ జరగనుంది. ఈ విషయాన్ని వర్సిటీ ఉప కులపతి ఆచార్య చింతా సుధాకర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన సెమినార్ బ్రోచర్లను సోమవారం విడుదల చేశారు. కార్యక్రమంలో వైవీయూ కుల సచివులు ఆచార్య వైపీ వెంకటసుబ్బయ్య, హ్యూమానిటీస్ డీఎన్ ఆచార్య రామప్రసాద్‌రెడ్డి, సదస్సు కమిటీ ప్రతినిధులు ఆచార్య ఎస్. ఈశ్వరరెడ్డి, ఆచార్య రమాదేవి, ఆచార్య పార్వతి, ఆచార్య గంగయ్య, డాక్టర్ రియాజున్నీసా తదితరులు పాల్గొన్నారు.

వెండి వస్తువుల బహూకరణ



వెండి వస్తువులు అందిస్తున్న దాత రామసుందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి ఆలయానికి దాదాపు దాదాపు రూ.7లక్షలు విలువ చేసే వెండి వస్తువులను బహూకరించారు. ముద్దనూరు మండలం రాజుగురవాయపల్లెకు చెందిన రాజుల రామసుందర్‌రెడ్డి, హారిక దంపతులు శివ లింగానికి దాదాపు రూ.5 లక్షలు విలువ చేసే వెండి కవచం, రూ.2లక్షలు విలువ చేసే మకర తోరణం అందించారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ యార్వ వెంకటసుబ్బయ, ప్రతాప్‌రెడ్డి, ఇంద్రావతి, అమరనాథరెడ్డి, మోక్షశ్రీ, బంగారు పని కృష్ణమాచారి, ఆలయ పాలక మండలి సభ్యుడు మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



మాదన విజయ్‌కుమార్



పాలెం మహేష్‌బాబు

కడప ఎడ్యుకేషన్ : వైఎస్సార్ కడపజిల్లా యూటీఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కడప యూటీఎఫ్ భవన్‌లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షుడిగా నాగార్జునరెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా మాదన విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పాలెం మహేష్‌బాబు, సహాధ్యక్షులుగా రవికుమార్, సుజాతరాణి, ట్రెజరర్‌గా నరసింహారావు, కార్యదర్శులుగా చెరకూరి శ్రీనివాసులు, డీవీ రవీంద్రుడు, చెన్నయ్య, గురుప్రసాద్,రమణ, పర్వీన్, ఏజాక్ అహ్మద్, మురళీకృష్ణ, చంద్ర ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాలెం మహేషబాబు, మాదన విజయ్‌కుమార్, రూతు ఆరోగ్య మేరీ, ఓబుల్‌రెడ్డి, ఆడిట్ కమిటి కన్వీనర్‌గా ప్రభాకర్, ఆడిట్ కమిటీ సభ్యులుగా శశిధరకుమార్, సుందరం, రవిశంకర్, శివప్రసాద్, రమణ, సీపీఎస్ జిల్లా కన్వీనర్‌గా సుదర్శన్, కో కన్వీనర్లుగా కరీముల్లా, ప వన్‌కుమార్, గంగయ్య అయ్యవారురెడ్డిలు ఎన్నిక య్యారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు ఎన్నికల అధికారిగా, లక్ష్మీరాజా పరిశీలకుడిగా వ్యవహరించారు.

ఓటర్ల జాబితా సక్రమంగా తయారు చేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

కడప సెవెన్‌రోడ్స్ : జిల్లాలో ఓటర్ల జాబితాను సక్రమంగా తయారు చేయాలని కలెక్టర్ విజయరామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్‌లో ఈఆర్ఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డూప్లికేట్ ఓటర్లు, వలస వెళ్లిన, మరణించిన, వివాహం చేసుకుని ఇతర ఊర్లకు వెళ్లిన, పునరావృతమైన పేర్ల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫారం-6, 7, 8 పెండెన్సీలు, అన్ ప్రాసెస్డ్ అప్లికేషన్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని చెప్పారు. ఫిర్యాదులు వచ్చి 30 రోజులు దాటిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలన్నారు. బీఎల్ఓలతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డులు వంటి అంశాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన దిశా నిర్దేశం చేశారు. 18-19 వయస్సు వారిని జాబితాల్లో చేర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు.

కుల గణనపై విస్తృత ప్రచారం

జిల్లాలో చేపట్టనున్న కుల గణనపై ప్రజల్లో విస్తృత అవగాహన, ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈనెల 27 నుంచి కులగణన ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందువల్ల సంక్షేమ పథకాల లబ్ధికి ఎలాంటి ఢోకా ఉండదన్న విషయాన్ని గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. 18 ఏళ్ల వయస్సున్న వారికి ఈకేవైసీ అవసరం లేదన్నారు. జీఓ నంబరు 17 ప్రకారం కుల గణన కోసం నోడల్ అధికారులను నియమిస్తామన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్, హౌసింగ్, ప్రయారిటీ బిల్డింగ్స్, జగనన్న ఆరోగ్య సురక్ష అంశాలను సమీక్షించారు. వీక్షిత్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఫిర్యాదులు స్వీకరణ

కడప సెవెన్‌రోడ్స్ : సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ విజయరామరాజు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. స్పందనతోపాటు మండల స్థాయిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం అర్జీలను కూడా సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ గణేష్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో గంగాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కోసం స్పెషల్

- దూర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు
- అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ సర్వీసులు
- ప్రైవేటుకు దీటుగా సేవలు



సీట్లు, ధరల వివరాలు..

బస్సు	సీట్ల సామర్థ్యం	కిలోమీటరు ధర (రూ.లలో)
పల్లె వెలుగు	56	52
ఎక్స్‌ప్రెస్	50	62
అల్ట్రాడీలక్స్	40	61
సూపర్‌లగ్జరీ	36	57
ఇంద్ర (ఏసీ)	40	79
గరుడ (ఏసీ)	41	89
అమరావతి (ఏసీ)	48	120

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటోంది. ప్రస్తుతం దూర ప్రాంతాలకు అద్దె ప్రాతిపదికన బస్సులను పంపేందుకు సిద్ధమైంది. తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల సరిహద్దురవాణా ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ విహార, వివాహ, తీర్థ యాత్రలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. కోరుకున్న ప్రాంతం నుంచి ఎంత దూరమైనా నిర్దేశించిన ధర చెల్లిస్తే అద్దె ప్రాతిపదికన బస్సులను అందిస్తోంది. అలాగే మరోవైపు కార్గో రవాణాలో కూడా రాణిస్తున్న ఆర్టీసీ ఇప్పుడు ప్రజలకు మరింత చేరువవుతోంది.

తీర్థ యాత్రలకు

ప్రస్తుత కార్తీక మాసం నేపథ్యంలో పంచరామాల సందర్శనకు అద్దె ప్రతిపాదిక లేక రెగ్యులర్ టిక్కెట్ విధానంపై కూడా బస్సులను నడుపుతోంది. శని, ఆది, సోమవారాల్లో టిక్కెట్ ధరపై వెళ్లే అవకాశం ఉండగా, మరోవైపు ఎక్కువ మంది ముందుకు వస్తే కిలోమీటరు ప్రాతిపదికన అద్దెపై బస్సులను పంపేందుకు సిద్ధమయ్యారు. శ్రీశైలం, శబరిమలై, షిర్డి, అరుణాచలం, వేలాంగిణి తదితరప్రాంతాలకు బస్సులను నడిపేందుకు సిద్ధంగా ఉన్నారు.

కిలోమీటరు ప్రాతిపదికన

దూర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన తీసుకోవాలంటే రోజుకు 480 కిలోమీటర్ల ప్రయాణానికి ధర చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత జీఎస్టీతోపాటు టోల్‌గేట్లు, పార్కింగ్ ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి


దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ మెరుగైన రవాణా సదుపాయాన్ని కల్పిస్తోంది. ప్రైవేటు ట్రావెల్స్ కన్నా తక్కువ ధరతో బస్సులను నడుపుతున్నాం. ఆర్టీసీ ఏర్పాటు చేసిన కౌంటర్‌లోగానీ, రిజర్వేషన్ సిబ్బందిని కలిసి ఏ తేదికి బస్సులు కావాలో బుక్ చేసుకోవచ్చు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- పాలిమేర గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రజా రవాణాధికారి, కడప

నవశకం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధితో పాటు పేదలకు అవసరమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో మెరుగైన పాలన అందిస్తున్నారు. పేదల సొంతింటి కల సాకారం చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతోందని వివిధ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్

ఉచిత వైద్యంతో ఎంతో మేలు



మా ఏరియా ఆసుపత్రిలోనే జగనన్న ఆరోగ్య సురక్ష కింద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నేను అక్కడికి వెళ్లాను. ఉచితంగా షుగర్, థైరాయిడ్ తదితర వైద్య పరీక్షలు చేయించుకున్నాను. ప్రభుత్వం పేదల వైద్యం కోసం వైద్య శిబిరాలను నిర్వహించడం సంతోషకరం. ఇలాంటి పథకాలను అమలు చేయడం వలన మాలాంటి వారికి ఎంతో మందికి మేలు జరిగింది.

– రేష్మ, హౌసింగ్ బోర్డు కాలనీ, కడప

నెరవేరిన సొంతింటి కల



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలలో భాగంగా చెప్పిన మాట ప్రకారం పేదలకు సొంతింటి కల నెరవేర్చాడు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అనేక మార్లు ఇంటి కోసం కార్యాలయాల చుట్టూ తిరిగినా సొంతింటి కల నెరవేరలేదు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే జగనన్న కాలనీల పేరుతో ఊర్లను నిర్మిస్తున్నారు. నల్లపురెడ్డిపల్లె గ్రామంలో జగనన్న కాలనీలో ప్రభుత్వం ఇచ్చిన నిధులతోపాటు సొంత డబ్బులతో సొంతింటి కల నెరవేర్చుకున్నాం. చాలా ఆనందంగా ఉంది.

– మండ్ల ఉమా మహేశ్వరి, నల్లపురెడ్డిపల్లె, పులివెందుల మండలం

మంచి విద్యాబోధన అందుతోంది



ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధితోపాటు నేడు మంచి విద్యాబోధన అందుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఫేషియల్ యాప్ రావడంతో ఉపాధ్యాయులు కూడా సకాలంలో పాఠశాలలకు వెలుతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోంది. విద్యా ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. తల్లిదండ్రుల్లో కూడా హర్షం వ్యక్తమవుతోంది.

– రమేష్‌బాబు, ఎస్‌జీటీ, అశోక్‌నగర్ ఎస్టీకాలనీ, కడప

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు

మేలు జరగాలంటే మళ్లీ జగనే రావాలి

- వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి
- 23న కడపలో సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని పిలుపు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి

కడప కార్పొరేషన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇక్కడి డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్ బాబు, డిప్యూటీ సీఎం అంజద్ బాషా, ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎవరూ, ఎక్కడా చేయని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాల్లో వారిని ఉన్నత స్థాయికి తీసుకొచ్చారన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు బీసీలకు పనిముట్లు ఇచ్చి వారిని కులవృత్తులకే పరిమితం చేయాలని చూస్తే, దివంగత వైఎస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రవేశపెట్టి ఆయా వర్గాలకు ఉన్నత చదువులు చదివించారన్నారు. సామాజిక సాధికార బస్సుయాత్రలకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని, కడపలో కూడా ఈ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, కడప మేయర్ కె. సురేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కీలక పదవులు కట్టబెట్టి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారన్నారు. పార్టీకి 8 రాజ్యసభ పదవులు వస్తే అందులో నాలుగింటిని బీసీలకే ఇచ్చారని గుర్తు చేశారు. మొదటిసారి యాదవులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించామన్నారు. అన్ని సామాజిక వర్గాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏ విధంగా మేలు చేసిందో తెలియజేయడానికే బస్సుయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు.

సామాజిక సాధికారత మా ప్రభుత్వ విధానం – డిప్యూటీ సీఎం

గతంలో సామాజిక సాధికారత ఒక నినాదంగా మాత్రమే ఉండేదని, ప్రస్తుత మా ప్రభుత్వం దానిని విధానంగా మార్చేసిందని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా అన్నారు. రాష్ట్ర జనాభాలో 70 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అన్ని ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకున్నాయని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 25 మంది మంత్రులుండగా 75 శాతం అనగా 17 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మంత్రులే ఉన్నారన్నారు. వారిలో ఐదుగురికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. అన్ని పదవుల్లో పనుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం తెచ్చారని అందులో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు.లక్షా ఎనభై వేల కోట్ల రూపాయలను డీబీటీ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అందించామన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మైనార్టీకి కూడా మంత్రి పదవి ఇవ్వకుండా పాలన చేశారని చెప్పారు. కడపలో 23వ తేది సాయంత్రం 3.30 గంటలకు ఏడు రోడ్ల కూడలి వద్ద సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభ జరుగనుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రాబోయే ఎన్నికల్లో పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం – ఎమ్మెల్సీ

రాబోయే ఎన్నికల్లో పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం జరుగబోతోందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి అన్నారు. పేదలకు ప్రతినిధిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటే పెత్తందారులకు ప్రతినిధిగా చంద్రబాబు ఉన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక 59వేల మందికి పదోన్నతులు ఇచ్చి, సామరస్యంగా బదిలీలు చేశారన్నారు. 3200 ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు భర్తీ చేయబోతున్నారని, 8200 పోస్టులకు డీఎస్సీ నిర్వహించనున్నారని తెలిపారు. గ్రూప్–1, గ్రూప్–2 పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ విడుదల కానుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మెన్ పులి సునీల్ కుమార్, వేర్ హౌస్ కార్పొరేషన్ ఛైర్మెన్ కరిముల్లా, టీటీడీ బోర్డు సభ్యులు ఎస్. యానాదయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు చొప్పా యల్లారెడ్డి, జయచంద్రారెడ్డి, సీహెచ్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

విద్యతో పాటు మంచి విలువలు నేర్పుదాం

కడప అర్బన్ : పిల్లలకు విద్యతో పాటు మంచి విలువలను నేర్పుదామని జిల్లా న్యాయసేవాధికారసంస్థ సెక్రటరీ, జడ్జి ఎం. ప్రదీప్‌కుమార్ అన్నారు.

'అంతర్జాతీయ బాలల దినోత్సవం, బాలల దినోత్సవ వారోత్సవాల ముగింపు' సందర్భంగా కడపలోని ప్రభుత్వ బాలుర గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, రేపటి జాతి సంపదలు అన్నారు. సరైన విద్యతో మాత్రమే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్ హోం సూపరింటెండెంట్ వీరయ్య, జిల్లా పర్యవేక్షణ అధికారి జి. చెన్నారెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ దేవరాజు, కేస్ వర్కర్ సుదర్శన్‌రెడ్డి, జోనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్స్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి ఎం. ప్రదీప్‌కుమార్

ప్రతి ఏడాది కాలువల ద్వారా నీరు అందిస్తాం

- కలెక్టర్ హామీ
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి వెల్లడి



కలెక్టర్ విజయరామరాజును సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిధిలోని రైతులకు ప్రతి ఏడాది రాజోలి, మైలవరం జలాశయాల ద్వారా కాలువలకు సాగు నీరు అందిస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. సోమవారం ప్రొద్దుటూరు నుంచి 200 మందితో కడపకు వెళ్లారు. అక్కడ కలెక్టరేట్ ఛాంబర్‌లో కలెక్టర్ విజయరామరాజుకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు సాగు చేసుకునేందుకు ఈ ఏడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రత్యామ్నాయంగా పంటలను ఆదుకునేందుకు గోపవరం, పెద్దశెట్టిపల్లె, వెలవలి, టంగుటూరు బ్రాంచ్ కెనాల్ ద్వారా నీరు అందిస్తున్నామన్నారు. రాజోలిలో నీరు లేని కారణంగా మైలవరం నుంచి నీరు విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరడంతో ఆయన వెంటనే స్పందించి నీరు విడుదల చేయించడంతోపాటు కాలువలోని పూడిక తొలగింపునకు నిధులు మంజూరు చేశారన్నారు. అలాగే ప్రతి ఏడాది మైలవరం నుంచి నీరు విడుదల చేసేందుకు అనుమతులు ఇవ్వాలని కోరగా, కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. కాలువల వెంబడి రోడ్డు లేని కారణంగా 10 వేల ఎకరాల్లో పంటలు పండిస్తున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లు నిర్మించేందుకు నిధులు విడుదల చేయాలని కోరగా, కలెక్టర్ ప్రతిపాదనలు తయారు చేసి తీసుకు రావాలని చెప్పారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో కనీసం కాలువల్లో పూడిక తీయించలేని టీడీపీ నేతలు ఇప్పుడు రైతుల ఓట్ల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. తన జోక్యంతోనే తొలిమారు 20 ఏళ్ల తర్వాత కాలువల్లో పూడిక తొలగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీ రాణి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, ఎంపీపీ శేఖర్ యాదవ్, రాజుపాళెం వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాజుపాళెం, ప్రొద్దుటూరు మండలాల అధ్యక్షులు గుద్దేటి రాజారాంరెడ్డి, మార్తల ఓబుళరెడ్డి, తాళ్లమాపురం సర్పంచ్ మాచిరెడ్డి కొండారెడ్డి, ఉప్పరపల్లె సర్పంచ్ రమణారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు!



అనారోగ్యంతో బాధపడుతున్న అక్కాతమ్ముడు

సింహాద్రిపురం: సింహాద్రిపురం మండలంలోని చెర్లోపల్లె గ్రామానికి చెందిన శ్రీహరి, గోవర్దని అనే అక్క, తమ్ముడు ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారు. అసలే పేదరికం.. దీనికితోడు అనారోగ్యం.. ఆపై ఆర్థిక భారం.. ఖరీదైన ఆసుపత్రులకు వెళ్లి వైద్య చికిత్స పొందలేని దయనీయ స్థితి. ఇది ఓ అక్కా తమ్ముడి దీనగాథ. వీరిద్దరూ కండరాల బలహీనత అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్నారు. వారిలో అక్క 10 తరగతి, సోదరుడు డిగ్రీ వరకు చదువుకున్నారు. వారి తండ్రి పదేళ్ల క్రితం చనిపోవడంతో వారి ఆలనా పాలన తల్లే చూసుకుంటోంది. ప్రభుత్వం నుంచి వారికి నెలకు రూ.5 వేలు పింఛన్ వస్తుంది. ఈ డబ్బులు వారి కుటుంబ పోషణకు.. వైద్యఖర్చులకు సరిపోవడం లేదు. వీరి పరిస్థితిని గమనించిన స్నేహిత అమృత సేవా సమితి అధ్యక్షుడు రాజు హైదరాబాదులో తన స్నేహితుడు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన జాషువాకు విషయం తెలిపారు. దీంతో ఆయన గత ఐదు నెలల నుంచి నెలకు రూ.2 వేలు చొప్పున పంపిస్తున్నారు. అలాగే వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న నెల్లూరు పవర్ యూత్ సేవా సమితి వారు నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందించారు. 2018వ సంవత్సరంలో స్నేహిత అమృత సేవా సమితి అధ్యక్షుడు రాజు దాతల సాయంతో ఈ కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. తమకు వైద్య సేవలు అందించేందుకు, కుటుంబ పోషణకు దాతలు పెద్దమనసుతో స్పందించి తమను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

క్రెడిట్ క్యాంపును విజయవంతం చేయాలి

- ముగిసిన సహకార వారోత్సవాలు
- ర్యాలీ నిర్వహించిన డీసీసీ బ్యాంకు ఉద్యోగులు



బ్యాంకు సిబ్బంది నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొన్న సీఈఓ కందుల రాజేంద్రకుమార్

కడప అగ్రికల్చర్ : డీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో గత వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న సహకార వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. 21వ తేదీ మంగళవారం నిర్వహించనున్న క్రెడిట్ క్యాంపును విజయవంతం చేయాలని కడప డీసీసీ బ్యాంకు సీఈఓ కందుల రాజేంద్రకుమార్ కోరారు. ఈమేరకు సోమవారం డీసీసీ బ్యాంకు ఉద్యోగులతోపాటు కడపలోని 4 బ్రాంచిల సిబ్బంది నాలుగు గ్రూపులుగా ఏర్పడి కడప నగరంలో ర్యాలీలను నిర్వహించారు. బ్యాంకు ఖాతాలు, రుణ సౌకర్యాలతోపాటు క్రెడిట్ క్యాంపునకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ బ్యాంకు సీఈఓ మాట్లాడుతూ కడప డీసీసీ బ్యాంకు 105 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ ఒక్క రూపాయి కూడా డిపాజిట్ ఖాతాదారులకు వడ్డీ తక్కువగా ఇచ్చిన చరిత్ర లేదన్నారు. వచ్చే ఏడాది జనవరి 30వ తేదీ వరకు బ్యాంకులో ఖాతా తెరిచిన వారికి రూ.2 లక్షల సురక్ష బీమా యోజన సౌకర్యం, రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉచితం అని తెలిపారు. కేవలం 100 రూపాయలతో ఖాతా ప్రారంభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఏటూరు ప్రతాప్‌రెడ్డి, ఏజీఎంలు వీరబ్రహ్మం, చీఫ్ మేనేజర్లు రాజేంద్రప్రసాద్, చంద్రకాంత్‌రెడ్డిలతో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప భక్తుడు మృతి

ఖాజీపేట : పూజకు వెళుతుండగా పాల వాహనం ఢీకొన్న సంఘటనలో ఓ అయ్యప్ప భక్తుడు మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున ఖాజీపేట మండలంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఖాజీపేట మండలం నాగసానిపల్లె గ్రామానికి చెందిన పోలం నాగరాజు (45), జయరాంపేటకు చెందిన మరో ఇద్దరు అయ్యప్ప భక్తులు కలలిసి లంకమలలోని శివాలయానికి కాలి నడకన బయలుదేరారు. కార్తీక మాసంలో తొలి సోమవారం కావడంతో తెల్లవారుజామున మూడు గంటలకే నిద్ర లేచి అయ్యప్పస్వామి పూజ ముగించుకుని నడుచుకుంటూ వెళ్లారు. కొద్ది దూరం వెళ్లగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన పాల లారీ నాగరాజును ఢీకొంది. స్పృహతప్పి పడిపోవడంతో సహచరులు అతన్ని కడప రిమ్స్‌కు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఢీ కొట్టిన వాహనం ఆపకుండా వెళ్లిపోవడంతో మిగిలిన అయ్యప్ప భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన పాల లారీని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

ఎర్రగుంట్లకు చేరుకున్న మహా పాదయాత్ర

ఎర్రగుంట్ల : రాబోవు సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175కి 175 స్థానాలు గెలిచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవరావు ఆకాంక్షించారు. ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు ఆయన చేస్తున్న మహా పాదయాత్ర సోమవారం ఎర్రగుంట్లకు చేరుకుంది. మంగళవారం పోట్లదుర్తి మీదుగా ప్రొద్దుటూరుకు చేరుకుంటుందన్నారు.

షిర్డిసాయిబాబా ఆలయ నిర్మాణానికి రూ.10లక్షల విరాళం




నగదును అందిస్తున్న జొన్నగడ్డల గుణరంజన్

లింగాల : లింగాల మండలం పార్నపల్లె గ్రామంలో షిర్డిసాయిబాబా ఆలయ నిర్మాణాన్ని దాతల సహకారాలతో నిర్మిస్తున్నారు. ఈ ఆలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ జొన్నగడ్డల సూర్యనారాయణ మనుమడు జొన్నగడ్డల గుణరంజన్ రూ.10,10,116లు విరాళంగా అందించారు. ఈ నగదును ఆలయ కమిటీ సభ్యులు రంగనాయుడు, రమణయ్యలకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

కడపలో విజిలెన్స్ అధికారుల దాడులు

కడప అర్బన్ : విజిలెన్స్ అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులతో కలిసి కడప నగరంలోని మండీబజార్, చిన్నచౌక్‌లో కిరాణా, జనరల్, బియ్యం అంగళ్లను తనిఖీ చేశారు. ఎం.ఆర్.పి లేకుండా అమ్మే వస్తువులు, ప్యాకింగ్ లైసెన్స్ పర్మిషన్ లేకుండా అమ్మే వాటిపై, తూకాలలో గల తేడాలు తదితర లోటు పాట్లపై 12 కేసులు గుర్తించి సుమారు లక్షా 3 వేల రూపాయలు జరిమానా విధించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులు జి. ఈదురుబాషా, అగ్రికల్చర్ ఆఫీసర్ ఈ. బాలగంగాధర్‌రెడ్డి, లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ పి.ఎం.వి మనోజ్, సీఎస్‌ఐడీటీ, విజిలెన్స్ హెడ్‌కానిస్టేబుల్ ఎస్. జనార్దన్‌రావు, ఎం. కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లు పన్ను నిబంధనలు తెలుసుకోవాలి



మాట్లాడుతున్న సబ్‌ట్రెజరీ అధికారి అనిల్‌కుమార్

కడప ఎడ్యుకేషన్ : ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే ప్రతి పెన్షనర్ ప్రస్తుత పన్ను నిబంధనలు తెలుసుకొని తగిన జాగ్రత్తలు తీసుకుంటే పన్ను నుంచి మినహాయింపు పొందే అవకాశం ఉంటుందని జిల్లా ఖజానాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పెన్షనర్లకు జిల్లా ఖజానాధికారి తమ కార్యాలయంలో స్థానిక సబ్‌ట్రెజరీ అధికారి అనిల్‌కుమార్‌తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామ్మూర్తినాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెన్షనర్లకు పాత, కొత్త పన్ను విధానాలు, ఎంత ఆదాయం ఉన్న వారికి ఏ విధానం ఉపయుక్తంగా ఉంటుందనే అంశాలపై అవగాహన కల్పించారు. ఏడు లక్షల వరకు వార్షికాదాయం ఉన్న వారు కొత్త విధానంలో ఎలాంటి సేవింగ్స్ రసీదులు సమర్పించనవ్వటికి పన్ను చెల్లించనవసరం లేదన్నారు. ఏడు లక్షలు మించి వార్షికాదాయం ఉండి 80సి, 80సిసి, 24బి వర్తించే సేవింగ్స్ ఉన్నవారు పాత విధానాన్ని ఎంచుకుని తగిన రసీదులు వెంటనే పెన్షన్ పొందుతున్న ఉప ఖజానా కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో సంఘ కార్యవర్గ సభ్యులు బాలఎల్లారెడ్డి, నారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి, చలపతిగౌడ్, శంకరయ్య, నారాయణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కడప రిమ్స్‌లో డీఎంఈ పర్యటన

ప్రభుత్వ సర్వజన వైద్యకళాశాల హెచ్‌ఓడీలతో సమీక్ష



కడప రిమ్స్‌లో అధికారులతో మాట్లాడుతున్న డీఎంఈ డాక్టర్ డీవీఎస్‌ఎల్ నరసింహం

కడప అర్బన్ : రాష్ట్ర వైద్య విద్య డైరెక్టర్(డీఎంఈ) డాక్టర్ డీవీఎస్ఎల్ నరసింహం కడప ప్రభుత్వ సర్వజన వైద్య కళాశాలలో సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు పర్యటించారు. వైద్య కళాశాలకు వచ్చిన ఆయనకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖతో పాటు సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. సురేశ్వర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ శ్రీనివాసనాయక్, డాక్టర్ కె. వరలక్ష్మి, మానసిక విభాగం వైద్య నిపుణులు డాక్టర్ వెంకటరాముడు, గైనకాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ లక్ష్మీసుశీల, జనరల్ సర్జరీ హెచ్‌ఓడీ డాక్టర్ శ్రీవాణి, ప్రభుత్వ దంతవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్న తదితరులు స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఆయన అన్ని విభాగాల హెచ్‌ఓడీలతో సమీక్ష నిర్వహించారు. అనంతరం రిమ్స్ ఆవరణంలో నిర్మాణ పనులలో 100 పడకల సామర్థ్యం కలిగిన మానసిక వైద్యశాల, 100 పడకల కేన్సర్ హాస్పిటల్, 452 పడకల సామర్థ్యం ఉన్న సూపర్ స్పెషాలిటీ విభాగాలను పరిశీలించారు. డిసెంబర్ నెలలో అన్ని నిర్మాణ పనులు పూర్తికావాలని సూచించారు. మంగళవారం పులివెందుల మెడికల్ కళాశాలలో నిర్మాణ పనులను పరిశీలించేందుకు వెళ్లనున్నారు.

విద్యార్థుల్లో కష్టపడే తత్వాన్ని అలవరచాలి



విజేతలతో డీసీసీ బ్యాంకు సీఈఓ

కడప అగ్రికల్చర్ : విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే కష్టపడే తత్వాన్ని అలవరచాలని కడప డీసీసీ బ్యాంకు సీఈఓ కందుల రాజేంద్రకుమార్, డీజీఎం ఏటూరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. 70వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులలో సహకార స్ఫూర్తి, సహకారోద్యమ ఆవశ్యకత, ప్రాధాన్యతపై అవగాహన కలిగించేందుకు కడప మున్సిపల్ హైస్కూల్ మెయిన్‌లో విద్యార్థులకు ఒకటో విభాగంలో ''సహకార సంఘాల వలన ఉపయోగాలు'', రెండవ విభాగంలో ''సామాజిక బాధ్యతలో సహకార సంస్థలు'' అనే అంశాలపై ఇటీవల వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సోమవారం హెచ్‌ఎం నాగమణి ఆధ్వర్యంలో డీసీసీ బ్యాంకు సీఈఓ కందుల రాజేంద్రకుమార్, డీజీఎం ఏటూరు ప్రతాప్‌రెడ్డిలు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు ఇప్పటి నుంచే పొదుపు నేర్చుకోవాలన్న ఉద్దేశంతో కిడ్డీ అకౌంట్స్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ వద్ద డ్వాక్రా మహిళల ఆందోళన

కడప అర్బన్ : కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ వద్ద సోమవారం డ్వాక్రా మహిళలు ఆందోళన చేపట్టారు. అశోక్‌నగర్ ప్రాంతానికి చెందిన సీఆర్‌పీ తన భర్తతో కలిసి దాదాపు రూ. 70 నుంచి 80 లక్షల రూపాయల మేరకు అవకతవకలకు పాల్పడినట్లు వారు ఆరోపించారు. దీంతో తమకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించారు. అయితే తమకు ఎలాంటి ఫిర్యాదు ఇంతవరకు ఇవ్వలేదని పోలీసులు తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

ఉద్యోగ అవకాశాలు !
గత 43 సంవత్సరాలుగా ఆర్థిక సేవలందిస్తున్న
కపిల్ చిట్స్ (రాయలసీమ) ప్రై.లి.
నందు కడప, ప్రొద్దుటూరు, రాజంపేట, బద్వేల్ మరియు మదనపల్లి బ్రాంచీలలో మార్కెటింగ్ ఆఫీసర్స్ మరియు అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగ అవకాశాలు కలవు.
విద్యార్హత: 10వ తరగతి ఆపైన (ఇంటర్,డిగ్రీ,పి.జి)
వయస్సు: 19 సం॥ నుండి 40 సం॥ల వరకు [illegible]
ఇంటర్వ్యూ తేది: 25-11-2023వ తేది శనివారం ఉదయం 10 గం॥ల నుండి 12 గం॥ల వరకు
ఇంటర్వ్యూ జరుగు ప్రదేశం: [illegible] Mig 93, APHB కాలనీ, Opp. [illegible] కడప
9948312025, 8096912489, 08562-254505
ఇంటర్వ్యూకి వచ్చేటప్పుడు బయోడేటా, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ జిరాక్స్ కాపీలు తప్పక తీసుకొని రావలెను.

fincare Small Finance Bank
CAREER IN BANKING
HIRING FOR MULTIPLE LOCATIONS IN KADAPA DISTRICT
NEED STAFF FOR RURAL MICRO LOANS & GOLD LOANS
REGIONAL / BRANCH MANAGERS & TRANSACTION OFFICERS FOR OPERATIONS
Qualification: Any Graduate or P.G Age: 30-40 years.
Minimum 4Yrs Experience in Rural Banking, Micro Finance, and gold loans. CTC- Best in industry.
REGIONAL / BRANCH / CENTRE MANAGERS
Qualification: 10th to Any Degree. Age: 21-35 years.
Freshers are Welcome (Female candidates can apply)
Salary + Allowance + Incentive + Staff Residence.
WALK IN - INTERVIEW ON 22.11.2023
Wednesday - From 10.00 AM to 4.00 PM
FINCARE SMALL FINANCE BANK
WALK IN @ KADAPA
No 4/386-1, Balaji Nagar, ZP Road, KADAPA – 516003
Contact : 8754 598 307, 9148 998 022
WALK IN @ PRODDATUR
24/25 to 30, First Floor, Ward No 14, Gandhi Road, PRODDATUR - 516360
Contact : 8333 846 617, 9014 441 986
You can also mail us : rajeeva.jr @ fincarebank.com
2 Wheeler and Driving License mandatory
Carry CV, DL, Aadhar and PAN for Interview

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ ONE SITTING : 10th, 12th, B.A, B.Com, B.Sc, M.Com, MBA, BBA, B.Tech., BCA, Veternery/Fisheries/ Dairy Science. (Eligible for Govt Jobs) Cont ✆ : 73383 76874 [R-212]

WANTED
■ పల్లా హాస్పిటల్ 7 రోడ్ సర్కిల్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి) అకౌంటెంట్, OT టెక్నీషియన్స్, PRO మరియు ఫార్మాసిస్ట్ కావలెను. సంప్ర: 9849040153. [C-777426]
■ శ్రీహాల్ ఆటోఫైనాన్స్ నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. అర్హత:10 th to Degree Pass/Fail. సంప్రదించండి: 7075460698, 8309802950 [C-1187780]
■ WANTED TELECALLERS కడపలో పనిచేయుటకు అనుభవం కలిగినా TELE CALLERS కావలెను. సంప్ర: 9640614336 [C-777372]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221873]
■ TATA PRAVESH లో పనిచేయుటకు సేల్స్ ప్రమోటర్స్ (FEMALE ONLY) కావలెను. జీతం : 9000–15000 సంప్ర: 9640431333, 9642531333 [C-777428]
■ నిరుద్యోగులకు శుభవార్త! కడప జిల్లాలో మా సంస్థలో పని చేయుటకు యువతీ/యువకులు కావలెను. జీ:14వేలు+DA 6వేలు+రూం, భోజనం ఫ్రీ, అ:7th-డిగ్రీ, ITI, డిప్లొమా. 9502400350. [L-781135]
■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను. మన కడప నగరంలో నెలకు 50,000 పైగా సంపాదించుకొనే గొప్ప సదవకాశం. సెల్: 91006 66992. [L-127]
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర: 9177736926 [G-824720]
■ Hyderbad లోని Zepto కంపెనీలో పనిచేయుటకు డెలివరి బాయ్స్ / గర్ల్స్ కావలెను. జీతం + బైక్ + హాస్టల్ వసతి కూడా కలదు.సంప్ర॥✆ 8919015932 [O-192017]
■ కష్టలెక్కీకాదు VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా,నర్సులు, వంట వారు, RMP&డాక్టర్స్ కావలెను. జీతం: 15000 – 40000/ఫ్రీరూమ్+భోజనం.Hyd. 7995365999 [HA-895]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K , Ph: 9160900024/ 9640400073 [HA-896]

గమనిక
[illegible]

సాక్షి
క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

GOVERNMENT OF ANDHRA PRADESH
THE AP SHILPARAMAM ARTS, CRAFTS AND CULTURAL SOCIETY
Tender notice.No. 53/AP/SHILPARAMAM/ TENDER/KDP/2023 Dt. 21.11.2023
Tenders are invited from the competent and eligible agencies for Operation & Maintenance of "Parking management services" on lease basis at Shilparamam, Kadapa. The above tender documents may be procured from the O/o the Administrative Officer Shilparamam, Kadapa and download from AP SACCS website www.shilparamamap.gov.in. The tender document fee shall be paid through DD for Rs. 2,000/- in favour CEO, APSACCS Vijayawada while submitting the tender. Issue of tender schedules from 21.11.2023. Last date for submission of the tenders @ 3.00 pm on 03-12-2023. For more details please contact Mobile No.8886652058 (or) 9441989272 and visit our website.
Sd/- A.O.Shilparamam, Kadapa.